Federation of Farmers Associations
ONE FAMILY ONE VOICE
ANDHRA PRADESH

# మామిడి పంట
# యాజమాన్య పద్ధతులు

**విలువ ఆధారిత మామిడి ఉత్పత్తి రంగంలో రైతుల పురోభివృద్ధి**

**రైతు సంఘాల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ వారిచే, ప్రచురితము**


## రైతు సంఘాల సమాఖ్య

**208, శ్రీవిజయా టవర్స్, ఎసి గార్డ్స్,**
**శాంతినగర్, హైదరాబాద్ - 500 028.**
**ఫోన్ : 23319643, ఫాక్స్ : 23378046**
E-mail : indian_farmers_federation@yahoo.com
Website : www.indianfarmers.org

# అధ్యయన బృందము


**శ్రీ యమ్. రామసుబ్బారెడ్డి**
రిటైర్డ్ సైంటిస్టు,
ఎన్.జి.రంగా వ్యవసాయ
విశ్వవిద్యాలయము

**యన్. ప్రదీప్ కుమార్**
మామిడి ప్రాజెక్టు పథక రూపకర్త,
రైతు సంఘాల సమాఖ్య

**శ్రీ అనంతరెడ్డి**
రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్,
ఉద్యానవన శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

**యన్. విజయ కుమార్**
మామిడి ప్రాజెక్టు పథక సంచాలకులు,
రైతు సంఘాల సమాఖ్య

**శ్రీ విజయచంద్ర నాయుడు**
రిటైర్డ్ వ్యవసాయ అధికారి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

**యమ్. వరప్రసాద్**
వ్యవసాయ నిపుణులు,
రైతు సంఘాల సమాఖ్య



First Edition : 2006

No.of Copies : 10,000




# ముందుమాట

చిత్తూరు జిల్లాలో, మామిడి తోటల రైతులు ఆరుగాలాలు కష్టపడి పండ్లు ఉత్పత్తి చేస్తున్నారు. ఐతే భూసార పరీక్షలు మొదలుకొని అంట్లు, తోటల యాజమాన్య పద్ధతులు మరియు మార్కెటింగ్‌పై రైతులకు సరియైన సేవలందక నష్టపోతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితులలో రైతులకు సేవలందించి పండించిన పండ్లకు గిట్టుబాటు ధర లభింపచేసేందుకు, ఆదాయం పెంచి ఆర్థిక పరిపుష్టి పెంపొందింపచేసేందుకు, రైతు సంఘాల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ ఒక బృహత్తర పథకాన్ని రూపొందించినది.

చిత్తూరు జిల్లాలో 22 మండలాలలో 45,559 హెక్టార్ల మామిడి తోటలలో 3,68,912 టన్నుల పండ్లు పండిస్తున్నారు. అయితే, మార్కెట్ సౌకర్యాలు సరిగాలేక, గిట్టుబాటుధర లభించక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులను సదరు పరిస్థితుల నుండి గట్టెక్కించేందుకు ఈ పథకం అన్ని విధాల సహాయపడుతుంది.

ప్రప్రథమంగా ఈ పథకాన్ని 5 మండలాలలో 3000 మంది రైతులకు ఉద్దేశించి కార్యక్రమం చేపట్టబడుతోంది. అందులో భాగంగా ఈ క్రింద కనపరచిన కార్యక్రమాలు చేపట్టబడుచున్నవి.

మామిడి తోటలు విరివిగా ఉన్న మండలాలలో 5 సహకార సంఘాలను ఏర్పరచి 3000 మంది మామిడి రైతులను సభ్యులుగా చేర్చుకొనుట. సదరు 5 సహకార సంఘాలను జిల్లా స్థాయిలో పరస్పర సహాయక సహకార మార్కెటింగ్ సంఘము ఏర్పరచి సదరు 5 సంఘాలను అనుబంధం చేసి రైతుల యాజమాన్యంలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించి గిట్టుబాటు ధర పొందుటకు కార్యాచరణ పథకము రూపొందించుట.

ఈ నేపథ్యంలో రైతు సంఘాల సమాఖ్య పండ్ల తోటల పెంపకంలో నిష్ణాతులైన శాస్త్రవేత్తల ద్వారా మామిడి తోటల పెంపకంలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై శిక్షణా తరగతులను ఏర్పాటు చేసినది. ఈ శిక్షణా తరగతులతోపాటు రైతులకు పూర్తి అవగాహన కల్పించుటకు మరియు రైతులకు సందేహము వచ్చిన వెంటనే నివృత్తి కొరకు ఒక "హ్యాండ్ బుక్" అందిస్తే బాగుంటుందని రైతు సంఘాల సమాఖ్య తలచినది. సదరు "హ్యాండ్ బుక్"లో మామిడి తోటలు పెంచుటకు అనువైన నేలలు, మొక్కలు నాటుటకు అనుకూలమైన సమయము మరియు పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, అంతర పంటలు, అంతర కృషి, కత్తిరింపులు, ముదురు తోటల పునరుద్ధరణ, కత్తిరించిన చెట్ల నిర్వహణ, మామిడిలో పూతకు ముందు, పూత సమయం మరియు కాయ పెరిగే దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు సమగ్ర సస్య రక్షణ, మామిడి కాయలు కోత సమయములో, రవాణా, ప్యాకేజింగ్, ఎగుమతులలో తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు విషయాలలో సమగ్రంగా చర్చించటం జరిగింది. ఈ "హ్యాండ్ బుక్" మామిడి తోటల పెంపకందారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని మరియు మామిడి తోటల రైతులు ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని ఆశిస్తూ...

**రైతు సంఘాల సమాఖ్య**
**ఆంధ్రప్రదేశ్**